30-05-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత
# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 242 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి

## ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు

- ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారందరిపై భారత్ నిర్ణయాత్మకంగా చర్యలు
- మరోసారి స్పష్టం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**జయభేరి, న్యూ డిల్లీ, మే 29 :**

ఆపరేషన్ సిందూర్' ఇంకా ముగియలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారందరిపై భారత్ నిర్ణయాత్మకంగా చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. పాక్ పై ఇప్పటికే మూడుసార్లు వారి సొంతగడ్డపైనే దాడులు చేశామని గుర్తు చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్దువార్ లో ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. 'బెంగాల్ గడ్డ నుంచి 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నా.. ఆపరేషన్ సిందూర్

...మిగతాది 2 లో

## రేపే ఎన్నికలు పెట్టండి మోదీకి దీదీ సవాల్



**జయభేరి, కోల్‌కత, మే 29 :**

అలిపుర్‌దువార్‌లో జరిగిన ర్యాలీలో మోదీ చేసిన ఈ వ్యాఖ్యలపై తాజాగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తున్న ఈ తరుణంలో మోదీ నుంచి ఇలాంటి కామెంట్స్‌ను తాను అస్సలు ఊహించలేదన్నారు. ఉగ్రవాదంపై పోరులో మనమంతా ఐక్యంగా ఉన్నామని, టెర్రరిజాన్ని సహించబోమని చెప్పేందుకు ఎంపీలు పర్యటిస్తున్నారని.. ఈ సమయంలో మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇదే సమయంలో ప్రధానికి ఆమె ఓ సవాల్ విసిరారు. ఆ చాలెంజ్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

...మిగతాది 2 లో

## భార్యను హతమార్చిన భర్త

**- జయభేరి, ములుగు:**

ములుగు జిల్లా జంగాలపల్లి క్రాస్ రోడ్ వద్ద రాత్రి వివాహిత సంగారబోయిన సౌందర్య దారుణ హత్యకు గురైంది, భార్య భర్తల మధ్య నెల రోజుల నుండి గొడవలు జరుగుతుండడంతో వారం రోజుల క్రితం సౌందర్య గ్రామంలోని తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది .అయితే కొందరు పెద్దమనుషులు సర్దిచెప్పి లక్ష్మయ్య ఇంటికి తీసుకువచ్చి భార్య భర్తలు ఇద్దరికి నచ్చ చెప్పారు, డిగ్రీ పరీక్షలు జరుగుతున్న క్రమంలో. సౌందర్య కుమారుడు అజయ్ హనుమకొండకు వెళ్ళాడు, ఈ క్రమంలో సౌందర్య , లక్ష్మయ్యకు మధ్య గొడవ జరిగింది, బుధవారం ఉదయం నుంచి వారి కిరణా షాపు మూసి ఉండడంగా లక్ష్మయ్య సౌందర్య ఇద్దరు కనిపించలేదు, పరీక్షల అనంతరం అజయ్ బుధవారం రాత్రి ఇంటికి చేరుకోగా. ఇంటికి గడియ పెట్టి ఉంది. తలుపు తీసి చూసే

...మిగతాది 2 లో



2 లో

## ముందుగానే రుతుపవనాలు

**సీజన్ కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఆయా జిల్లాల ఇంచార్జీ మంత్రులు జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించి జూన్ 1 నాటికి నివేదికలు అందజేయాలని చెప్పారు. రాబోయే నెల రోజులు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగెత్తించాల్సిందేనని స్పష్టం చేశారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్రంలో 15 రోజులు ముందుగానే రుతుపవనాలు ప్రవేశించడంతో వానాకాలం సీజన్‌లో పంటల సాగు విషయంలో రైతులకు అవసరమైన తక్షణ చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచడం, మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి కీలకమైన అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఇతర మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పలు సూచనలు చేశారు. సీజన్ కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఆయా జిల్లాల ఇంచార్జీ మంత్రులు 29, 30 తేదీల్లో జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించి జూన్ 1 నాటికి నివేదికలు అందజేయాలని చెప్పారు. రాబోయే నెల రోజులు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగెత్తించాల్సిందేనని స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, సేకరించిన ధాన్యంపై 48 గంటల్లో రైతులకు రూ. 12,184 కోట్లు చెల్లించినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 90 శాతం మేరకు ధాన్యం

## కేటీఆర్ టార్గెట్‌గా కవిత



**జయభేరి, హైదరాబాద్, మే 29 :**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మీడియాతో చిట్‌చాట్‌లో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. పార్టీలోని అంతర్గత సమస్యలను మీడియాతో పంచుకోవడంతో, ఆ పార్టీలో అంతర్గత సంక్షోభం నెలకొన్నట్లు అర్థం అవుతోంది. తనపై కుట్రలు జరుగుతున్నాయని చెప్పడం ఆ గులాబీ పార్టీలో పాతుకుపోయిన విభేదాలు, నాయకత్వ సంక్షోభాన్ని చూపించేలా ఉన్నాయి తనపై కుట్రలు జరుగుతున్నాయంటూ మాట్లాడిన కవిత పార్టీపై జరుగుతున్న మరో కుట్రను బహిర్గతం చేశారు. బీఆర్ఎస్ ని బీజేపీలో కలిపేందుకు కొందరు పార్టీ అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కుట్ర తాను జైలుకు వెళ్లినప్పటి నుంచి మొదలైందని వివరించారు. జైలుకు వెళ్లేటప్పుడు పార్టీకి రాజీనామా చేస్తానని చెప్పినా తన మాట వినలేదని వాపోయారు. అయితే ఇక రానున్న రోజుల్లో పార్టీ మనుగడ కష్టం అన్న రీతిలో ఆమె చేసిన సంచలన వ్యాఖ్యలు

...మిగతాది 2 లో



## భారీగా పెరుగుతున్న డిఫెన్స్ ఆర్డర్లు

2 లో

## వరి సాగులో తెలంగాణ నంబర్ వన్

- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**జయభేరి, కరీంనగర్:**

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పండని విధంగా అత్యధికంగా దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్ వన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాలేశ్వరం సుందిళ్ల అన్నారం మేడిగడ్డ బ్యారేజీ లో నుంచి చుక్క నీరు రాకున్నా అధికారుల సహకారం ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల అత్యధికంగా వరి సాగైందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వానాకాలం పంటల సాగు సన్నద్ధతపై కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన

...మిగతాది 2 లో

## సంక్షేమాన్ని పంచిపెడదాం

### అభివృద్ధిలో భాగస్వాములమౌదాం

- చంద్రబాబు నాయుడు



**జయభేరి, కడప:**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నన్ను మళ్లీ ఎన్నుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు సవినయంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాస్వామ్యయుతంగా సంస్థాగత ఎన్నికలు జరుపుకోవడం తెలుగు దేశం పార్టీ ఆనవాయితీ. అదే ప్రకారం కడప మహానాడులో పార్టీ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. నా పేరు ప్రతిపాదించిన, సమర్థించిన, ఆమోదించిన వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. మీరు నా పై ఉంచిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, 'కార్యకర్తే అధినేత' అనే సూత్రానికి

...మిగతాది 2 లో

## కారుకు కీ దొరికేనా



**జయభేరి, హైదరాబాద్, మే 29:**

మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రస్తుతం బీఆర్ఎస్ లో కీలక నేతగా మారారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మించి హరీశ్ దూసుకు పోతున్నారు. ప్రతి అంశంలో హరీశ్ ముందుంటున్నారు. హరీశ్ జిల్లాల పర్యటనకు వెళుతున్నప్పుడు వచ్చే రెస్పాన్స్ మామూలుగా ఉండటం లేదు.అదే ఇప్పుడు గులాబీ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. వరసగా అనేక జిల్లాల్లో ఆయన పర్యటించి వచ్చారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా హరీశ్‌రావు నాయకత్వంపై గులాబీ పార్టీ క్యాడర్‌లో

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ముందుగానే రుతుపవనాలు

సేకరణ పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కలెక్టర్లను అభినందించారు. అలాగే, రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించే విషయంలో అక్కడక్కడ ఇబ్బందిగా మారిన విషయాన్ని ప్రస్తావించి తీసుకోవలసిన చర్యలను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 29 శాతం అధిక వర్షపాతం నమోదైందని, సీజన్ ముందుగా రావడంతో ప్రత్యేకంగా వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ విషయంలో కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలని, వానాకాలం సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాలు, ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్లకు వివరించారు.

## సంక్షేమాన్ని పంచిపెడదాం

అనుగుణంగా పని చేస్తానని ఈ సందర్భంగా మరొక్కమారు తెలుపుతున్నాను. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో ఎన్ డి ఏ కూటమి ఘన విజయం సాధించింది. ఆ విజయం మన బాధ్యతను పెంచింది. గాడితప్పిన రాష్ట్రాన్ని ఇప్పటికే చాలా రంగాల్లో సరిదిద్దాం. పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నాం. అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా ముందుకు తీసుకువెళుతున్నాం. పెట్టుబడుల కోలాహలంతో, పరుగులు పెడుతున్న నీటిపారుదల ప్రాజెక్టులతో, భవిష్యత్తును అందంగా చూపించే మౌలికసదుపాయాల కల్పనతో, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సాయంతో రాష్ట్రం ముందడుగు వేస్తున్నది. సంక్షేమాన్ని పంచిపెడదాం... అభివృద్ధిలో భాగస్వాములమౌదాం... భావితరాలకు మార్గదర్శులమౌదాం. ప్రపంచ దేశాల్లో తెలుగువారి సత్తాను చూపే దిశగా పయనిద్దాం. నా జీవితం తెలుగు ప్రజల సేవకే అంకితమని మరొక్కమారు తెలుపుకుంటూ ఈ అద్భుత అవకాశాన్ని నాకు అందించిన వారికి మరోసారి కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నానని అన్నారు.

## కారుకు కీ దొరికేనా..

నమ్మకం పెరుగుతుంది. పార్టీ ఓటమి చెందినా ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా కార్యకర్తలకు అండగా ఉండే మాస్ లీడర్ గా హరీశ్ రావు గుర్తింపు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెచ్చుకున్నట్లుంది. ట్రబుల్ షూటర్ గా కూడా మారారు. బీఆర్ఎస్ పార్టీ తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆయన కేవలం మంత్రిగానే ఉన్నారు. అప్పుడు పాలన అంతా కేసీఆర్, కేటీఆర్ చేతుల్లోనే నడిచేది. ఇక ఎన్నికల సమయంలో టిక్కెట్లను ఖరారు చేసే సమయంలో కూడా మామ కేసీఆర్ మేనల్లుడు హరీశ్ రావు ప్రతిపాదనలను పెద్దగా పట్టించుకోలేదన్నారు. అంతా కేసీఆర్, కేటీఆర్ ఇష్టారాజ్యంగానే టిక్కెట్ల కేటాయింపు జరిగింది. ఇక రాజ్యసభ, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలోనూ హరీశ్‌రావు జోక్యం అనేది ఏమాత్రం తొమ్మిదేళ్ల పాటు జరగలేదు. దీంతో హరీశ్‌రావు తనకు అత్యంత సన్నిహితులు, అనుచరులకు కూడా ఆయన నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయారంటారు. ఇక బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ ను నియమించినప్పుడు కూడా హరీశ్‌రావు ఒకింత అసంతృప్తికి గురయ్యారని చెబుతారు. అందుకే కేటీఆర్ ఆయన ఇంటికి వెళ్లి మరీ కలసి బావతో మాట్లాడి వచ్చారని చెబుతారు. హరీశ్‌రావు గులాబీ పార్టీకి పెద్ద ఎస్సెట్. అందులో ఏమాత్రం సందేహం లేదు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి మామ కేసీఆర్ వెన్నంటి ఉంటూ ఆయన చెప్పిన పని చేస్తూ వచ్చిన హరీశ్ రావు తర్వాత మంత్రివర్గంలో చేరినా పెద్దగా పాలనలో జోక్యం లేకుండా చేశారన్న ఆరోపణలున్నాయి. అలాగే పార్టీపై ఆయనకు పట్టు పెంచే పరిస్థితి కూడా లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ లో ఆయనకు కీలక పదవి ఏమీ లభించకపోవడమే ఇందుకు కారణం. కానీ హరీశ్‌రావు కేసీఆర్ నాయకత్వాన్ని ఎన్నడూ వ్యతిరేకించలేదు. అధికారం కోల్పోయిన తర్వాత హరీశ్‌రావు మరింతగా పాపులర్ అవుతున్నారు. తాజాగా కవిత ఎపిసోడ్ తర్వాత హరీశ్ రావుకు మరింతగా పార్టీ అధినాయకత్వంలో నమ్మకం పెరిగింది. దాదాపు ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెళ్లి హరీశ్ రావు సమావేశమవుతున్నారు. కేవలం కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యే అంశాలు మాత్రమే కాకుండా రాష్ట్ర రాజకీయ పరిస్థితులను గురించి కూడా చర్చిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిత్యం విరుచుకుపడుతూ హరీశ్ రావు బీఆర్ఎస్‌లో ఏ ఘటన జరిగినా హరీశ్ ముందుంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ లో కేసీఆర్, కేటీఆర్‌లను మించి మరింత పదునుగా విమర్శలు ప్రభుత్వంపై చేస్తుండటంతో కారు పార్టీలో హరీశ్ కు ఫ్యాన్స్ మరింత పెరుగుతున్నారు.

## ఎన్నికలు పెట్టండి మోదీకి దీదీ సవాల్

బెంగాల్‌లో రేపే అసెంబ్లీ ఎన్నికలు పెట్టాలని మోదీకి సవాల్ విసిరారు మమతా బెనర్జీ. రాష్ట్ర ప్రజలంతా తమ వైపే ఉన్నారని ఆమె పేర్కొన్నారు. తృణమూల్‌కు ఢోకా లేదని.. తక్షణం ఎన్నికలు నిర్వహించినా తమదే విజయమని దీదీ స్పష్టం చేశారు. కాగా, అలిపుర్‌దువార్‌లో జరిగిన సభలో మమతా సర్కారుపై తీవ్రంగా మండిపడ్డారు మోదీ. బెంగాల్ ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తోందని.. ముర్షిదాబాద్, మాల్డా అల్లర్లే దీనికి ఉదాహరణ అని అన్నారు. గూండాలకు స్వేచ్ఛ ఇచ్చి ప్రజలపై ఉసిగొల్పారని ప్రధాని ఆరోపించారు. ఇలాగేనా ప్రభుత్వం నడిపేది అని దుయ్యబట్టారు. ప్రతి అంశంలో కోర్టులు కలుగజేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. తృణమూల్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని.. ఈ సర్కారు మాకు వద్దని అంటున్నారని పేర్కొన్నారు మోదీ. ఈ వ్యాఖ్యలపై దీదీ పైవిధంగా స్పందించారు. వెంటనే ఎన్నికలు పెట్టాలని ప్రధానికి సవాల్ విసిరారు.

## ఇంకా ముగియలేదు

ఇంకా ముగియలేదు. పాకిస్థాన్‌ను ఇప్పటికే దాని సొంత గడ్డపై మూడు సార్లు దాడులు చేశాం. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారందరిపై భారత్ నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తుంది. భారతీయ మహిళల గౌరవాన్ని అవమానించిన ఉగ్రవాదులపై దేశ సాయుధ దళాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. ఉగ్రవాదులు మన సోదరీమణుల సింధూరాన్ని తుడిచివేశారు. మన సైన్యం సింధూరం శక్తిని వారికి తెలిసేలా చేసింది. ఉగ్రవాదం పట్ల భారత్ జీరోటాలరెన్స్ విధానాన్ని అవలంభించింది. పాక్ ఎన్నడూ ఊహించని సరిహద్దు ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. వారి భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ మూడుసార్లు దాడులు చేశాం. ఆపరేషన్ సిందూర్‌తో.. భారత్‌పై దాడి చేస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రపంచానికి చాటిచెప్పాం. ఈ విషయాన్ని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలి' అని ప్రధాని వ్యాఖ్యానించారు.

## భార్యను హతమార్చిన భర్త

సరికి తల్లి సౌందర్య చనిపోయి కనిపించింది, దీంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు ,ఘటన స్థలానికి సిఐ,ఎస్ఐలు చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, కాగా భార్యపై అనుమానంతో కుమారు ఇంట్లో లేని సమయంలో లక్ష్మీ హత్య చేసి పారిపోయాడని గ్రామస్తులు చెబుతున్నారు.

## కేటీఆర్ టార్గెట్‌గా కవిత

ఇప్పుడు గులాబీ పార్టీ కార్యకర్తలు, నేతలను షాక్‌కు గురి చేస్తున్నాయి. అంతే కాకుండా తాను ఈ కుట్రలకు అడ్డుపడుతున్నందుకే తనను బయటకు పంపే కుట్రలు చేస్తున్నారన్నట్లుగా కవిత వ్యాఖ్యలు ఉన్నాయి. కేసీఆర్‌కు తాను రాసిన లేఖను ఎవరు బయటపెట్టారో వెలికి తీయమంటే తనపై దుష్ప్రచారానికి దిగారని ఆగ్రం వ్యక్తం చేశారు కవిత. లీకు వీరులు పట్టుకోమంటే, గ్రీకు వీరులు తనపై దండెత్తుతున్నారని ఎద్దేవా చేశారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యలు నాయకత్వ స్థానంలో ఉన్న కొందరు నేతలు తనను పార్టీలో బలిపశువును చేసేందుకు కుట్రలు చేస్తున్నారన్న చర్చకు దారి తీస్తోంది. తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వచ్చిన తప్పుడు వార్తలను ఎందుకు పార్టీ ఖండించడం లేదని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేస్తున్నారన్న కవిత తన జోలికి వస్తే సహించనని హెచ్చరికలు చేశారు. పార్టీలో అందరూ సమానమే అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా కవిత బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడని స్పష్టంగా మీడియా ముందు చెప్పినట్లు అర్థం చేసుకోవచ్చు. పార్టీలో నెంబర్ వన్ కేసీఆర్, నెంబర్ టూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అయితే తాను కేసీఆర్ నాయకత్వం తప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వాన్ని అంగీకరించేది లేదన్న సంకేతాలు ఈ వ్యాఖ్యల ద్వారా పార్టీ అధినేతకు పంపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే పార్టీ అధ్యక్షుడైన కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కేటీఆర్‌కు కట్టబెట్టారు.

# భారీగా పెరుగుతున్న డిఫెన్స్ ఆర్డర్లు

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశంపై ప్రపంచ దేశాల వైఖరి ఒక్కసారిగా మారిపోయింది.. అమెరికా లాంటి దేశం కూడా మన గురించి ప్రత్యేకంగా ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఇక ఇతర దేశాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.



ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సాయుధ సంపత్తి.. ఆయుధ సామర్థ్యం ప్రపంచానికి సరికొత్తగా తెలిసింది. ఇక ఉగ్రవాద దేశం పాక్‌కు ఐతే ఎన్నో విధాలుగా నష్టం జరిగింది. ఉగ్రవాద స్థావరాలు నేలకూలిపోయాయి. విలువైన జలాలు ఆగిపోయాయి. పంట పొలాలు ఎండిపోతున్నాయి. తినడానికి తిండి గింజలు కరువయ్యాయి. మొత్తంగా చెప్పాలంటే తాగడానికి కూడా ఇప్పుడు అక్కడ నీరు లేదు. దేహి అంటూ చివరికి మన పాదాల మీద పడాల్సిన పరిస్థితి అక్కడి ప్రజలకు ఏర్పడింది. ఇప్పటికే నీటి కోసం మన దేశానికి ఉగ్రవాద దేశం అనేకసార్లు లేఖలు రాసింది. అయినప్పటికీ భారత్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఆపరేషన్ సిందూర్ మనకు అనేక ప్రయోజనాలను అందించింది. ఇందులో ఒకటి శత్రుదేశంలో దాక్కుని ఉన్న ముష్కరులను సర్వనాశనం చేయగా.. మరపక మన ఆయుధాల పనితీరు ఎంత కచ్చితంగా ఉన్నాయో ప్రపంచానికి తెలిసాయి. కేవలం ఫారిన్ కంట్రీస్ వెపన్స్ మీద ఆధారపడకుండా.. వాటికి ఇండియన్ టెక్నాలజీ జత చేయడం వల్ల ఊహించిన దానికంటే ఎక్కువ ఫలితాలు వచ్చాయని డిఫెన్స్ నిపుణులు చెబుతున్నారు. ఇజ్రాయిల్ నుంచి ఇండియన్ డిఫెన్స్ సంస్థ అయినటువంటి నైబీ లిమిటెడ్ కు భారీ ఆర్డర్ ఇచ్చింది. యూనివర్సల్ రాకెట్ లాంచర్లను సరఫరా చేయాలని కోరింది. ఈ ఆర్డర్ విలువ 150 కోట్లుగా ఉంటుందని తెలుస్తోంది. గడచిన కొన్ని వారాలుగా నేసనల్ డిఫెన్స్ స్టాక్ పై ఇన్వెస్టర్లు ఫోకస్ చేస్తున్నారు. ఈ క్రమంలో తాజా డీల్ వల్ల నైబ్ కంపెనీ షేర్ల ధర ఏకంగా 5% గ్రోత్ రిజిస్టర్ చేసింది. స్మాల్ క్యాప్ డిఫెన్స్ కంపెనీ స్టాక్ ధర ప్రస్తుతం ఒక్కొక్కటి 1602 రూపాయల వద్ద ట్రేడింగ్ సాగింది. గడిచిన 52 వారాల గరిష్ట ధర 2045 గా ఉన్న విషయం విధితమే. నైబీ సంస్థ పూణె కేంద్రంగా కార్యకలాపాల సాగిస్తోంది. 300 కిలోమీటర్ల రేడియస్ లో పనిచేయగలగే రాకెట్ లాంచర్లను తయారు చేయడం ఈ సంస్థ కున్న ప్రత్యేకత. ఈ కంపెనీ ఇజ్రాయిల్ దేశానికి రాకెట్ లాంచర్లను 2027 నవంబర్ మూడు నాటికి అందజేయాల్సి ఉంటుంది. అయితే ఈ లాంచర్లను ఏ సంస్థ డెలివరీ అందుకుంటున్నదో.. ఆ వివరాలను నైబీ సంస్థ గోప్యంగా ఉంచింది. ఇక కంపెనీ రిసీవ్ చేసుకున్న ఆర్డర్ ప్రపంచ స్థాయిలో అతెంటిఫికేషన్ ఇస్తుందని.. బిజినెస్ గ్రోత్ కు ఉపయోగపడుతుందని డిఫెన్స్ వర్గాలు అంటున్నాయి. ఇక దేశంలోని మొట్టమొదటిసారిగా నైబి సంస్థ వరల్డ్ మార్కెట్లో పాగా వెయ్యడానికి హైటెక్ యూనివర్సల్ రాకెట్ లాంచర్ లు తయారు చేస్తోంది. గడచిన ఐదు సంవత్సరాలలో నైబీ సంస్థ 16వేల శాతం రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. జూన్ 2020లో ఈ సంస్థ స్టాక్ ధర ఒక్కొక్కటి 9.93 గా ఉండటం విశేషం. కానీ ప్రస్తుతం అది 1600 పెరిగిపోయింది. ఇక గడిచిన నెలల కాలంలో స్టాక్ గ్రోత్ 18% పెరిగింది. భారత్ రక్షణ రంగంలో స్వావలంబన సాధించడానికి కావేరి ఇంజిన్ ప్రాజెక్ట్ ఒక కీలకమైన ప్రయత్నం. 1980లలో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్, స్వదేశీ ఫైటర్ జెట్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసి, విదేశీ దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగింది. సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ ద్వారా రక్షణ నిపుణులు, ఔత్సాహికులు, సామాన్య పౌరులు ఈ ప్రాజెక్ట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ ఉద్యమం భారత వాయుసేన సాంకేతికతలో ఆత్మనిర్భరత సాధించే దిశగా ఒక బలమైన పిలుపునిస్తోంది. కావేరి ఇంజిన్‌ను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ అభివృద్ధి చేసింది. ఈ లో-బైపాస్, ట్విన్-స్పూల్ టర్బోఫ్యాన్ ఇంజిన్‌ను 80 కిలో న్యూటన్ల థ్రస్ట్ ఉత్పత్తి చేసేలా రూపొందించారు, ప్రధానంగా లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్‌కు శక్తిని చ్చేందుకు. అయితే, థ్రస్ట్ లోపాలు, బరువు సమస్యలు, అణ్వస్త్ర పరీక్షల వల్ల విధించిన అంతర్జాతీయ ఆంక్షలు ఈ ప్రాజెక్ట్‌ను ఆలస్యం చేశాయి. ఫలితంగా, తేజస్ విమానాలు అమెరికా జనరల్ ఎలక్ట్రిక్ F404 ఇంజిన్లను ఉపయోగించాయి. కావేరి ఇంజిన్ ప్రాజెక్ట్ అనేక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొంది. ఏరోథర్మల్ డైనమిక్స్, సింగిల్ క్రిస్టల్ బ్లేడ్ తయారీ, స్టాచ్ కంట్రోల్ సిస్టమ్ వంటి అధునాతన సాంకేతికతల అభివృద్ధిలో భారత్‌కు అనుభవం తక్కువగా ఉంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత, పశ్చిమ దేశాల సాంకేతిక ఆధిపత్యం కూడా ప్రధాన అడ్డంకులుగా నిలిచాయి. అయినప్పటికీ, ఇటీవలి సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్‌లో గణనీయమైన పురోగతి సాధించారు. కావేరి డెరివేటివ్ ఇంజిన్ కిలో న్యూటన్ల డ్రై థ్రస్ట్‌ను సాధించి, 2024లో ఫ్లైట్ టెస్టింగ్‌కు అనుమతి పొందింది. ఈ ఇంజిన్‌ను మానవ రహిత యుద్ధ విమానం 'ఘాతక్'లో ఉపయోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్‌లో నిలిచింది, ఇది భారత పౌరులు, రక్షణ నిపుణులు, ఔత్సాహికుల ఏకగ్రీవ ఆకాంక్షను ప్రతిబింబిస్తోంది. ఈ ఉద్యమం భారత్‌ను విదేశీ ఇంజిన్లపై ఆధారపడకుండా చేయడం, జాతీయ భద్రతను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ ఏప్రిల్ 30, 2025న కావేరి ప్రాజెక్ట్‌కు అదనపు నిధులను ప్రకటించడంతో ఈ ఉద్యమం మరింత ఊపందుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌కు మరింత నిధులు, వనరులు కేటాయించాలని నెటిజన్లు కోరుతున్నారు. కొందరు ఈ ప్రాజెక్ట్ కోసం ఉచిత పథకాల నిధులను తగ్గించాలని సూచించారు, ఇది జాతీయ ప్రయోజనాలకు ఎంత ముఖ్యమో సూచిస్తుంది. కావేరి ఇంజిన్‌ను మరింత శక్తివంతంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు భారత్ ఫ్రాన్స్‌లోని సాఫ్రాన్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం కింద, కొత్త లోహ మిశ్రమాలు, సింగిల్ క్రిస్టల్ బ్లేడ్‌లు, అధునాతన టర్బోఫ్యాన్ సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి సాఫ్రాన్ సహకారం అందిస్తుంది. ఈ సహకారం ద్వారా కావేరి 2.0 వంటి మరిన్ని అధునాతన వెర్షన్‌లను తయారు చేసే అవకాశం ఉంది, ఇవి అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్, ఘాతక్‌లలో ఉపయోగపడతాయి. కావేరి ఇంజిన్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, భారత్ రక్షణ రంగంలో ఒక సుప్రధానమైన మైలురాయిని సాధిస్తుంది. ఇది కేవలం ఫైటర్ జెట్‌లకు శక్తినిచ్చే ఇంజిన్‌గా మాత్రమే కాక, భారత్‌ను సాంకేతికంగా, వ్యూహాత్మకంగా ఆత్మనిర్భర దేశంగా నిలబెడుతుంది. ఇటీవలి 'ఆపరేషన్ సిందూర్' వంటి విజయాలు భారత సైనిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయి. కావేరి ఇంజిన్ వంటి స్వదేశీ ప్రాజెక్ట్‌లు ఈ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయి. ఉద్యమం కేవలం సోషల్ మీడియా ట్రెండ్ కాదు, ఇది భారత జాతీయ ఆకాంక్షలకు, రక్షణ రంగంలో స్వావలంబనకు ఒక బలమైన పిలుపు. ఈ ప్రాజెక్ట్‌కు అవసరమైన నిధులు, వనరులు, సాంకేతిక నైపుణ్యం అందించడం ద్వారా భారత్ తన రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేయగలదు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలు భారత్‌ను గగనతల యుద్ధ సాంకేతికతలో అగ్రగామిగా నిలబెట్టగలవు.

# వరి సాగులో తెలంగాణ నంబర్ వన్

▶▶ మొదటిపేజీ తరువాయి

జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య చిన్నమైలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.. భూభారతి వరి ధాన్యం కొనుగోళ్లపై దాదాపు నాలుగు గంటల పాటు మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఖరీఫ్ సీజన్ లో ఎస్సారెస్పీ నీటి విడుదల ప్రణాళికలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపి లను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం సిల్ట్ కారణంగా తగ్గిందని, రాష్ట్ర ప్రభుత్వం పాలసీ ప్రకారం ఎస్సారెస్పీ రిజర్వాయర్ పూడికతీత, డీ సిల్టేషన్ ఆధునిక పద్దతుల్లో పూర్తి చేసి పూర్వపు సామర్థ్యం తీసుకొని వస్తామని అన్నారు. అదే విధంగా కడెం ప్రాజెక్టు తో పాటు ఇతర ప్రాజెక్టుల్లో సిల్ట్ తొలగించేందుకు అత్యాధునిక పద్ధతులను వినియోగిస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలువలు, తూములు, ఓటి మరమ్మత్తు పనులు ఓ & పి క్రింద పూర్తి చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించి సాగునీటిపారుదల శాఖ అధికారులు తక్షణమే ప్రతిపాదన రూపొందించాలని వాటికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇందుకు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సాకారంతో ముందుకు వెళ్తానని ప్రకటించారు. 28 మే నాటికి యాసంగి పంట కొనుగోలు కోసం రైతులకు రాష్ట్రంలో దాదాపు 13 వేల కోట్లు చెల్లించామని, గత ప్రభుత్వ హయాంలో ఇదే సమయం 2023 సంవత్సరానికి 3 వేల 500 కోట్లు మాత్రమే చెల్లించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతులకు మనం 2 వేల 782 కోట్ల చెల్లిస్తే 2023 లో 538 కోట్లు మాత్రమే చెల్లించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం 28 మే నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే , 2023 లో 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కోనుగోలు చేసిందని పేర్కొన్నారు. సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. బండ్ల వాగు ఎత్తిపోతల పథకాన్ని వారం రోజులలో ప్రారంభిస్తామని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. నీరు అందుబాటులో ఉండి, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు. యాసంగి సీజన్ లో తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున ధాన్యం సాగు జరగలేదన్నారు. దేశంలో వరి పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని అన్నారు. ప్రాజెక్టులలో ఉన్న నీళ్లు సమర్థవంతంగా వినియోగించడం వల్ల పెద్ద ఎత్తున పంటలు పండాయన్నారు. సాగునీటిని పొదుపు క్రమంగా వాడటం వల్లే పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు. యాసంగి పంట సన్న రకాల వడ్లను బాయిల్డ్ రైస్ గా మార్చేందుకు ప్రభుత్వం రైస్ మిల్లులో ప్రతిపాదనలు ఆమోదిస్తుందని అన్నారు. ఈ ప్రణాళిక అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోను చర్చిస్తామని తెలిపారు. నీటి పారుదల శాఖ పరిధిలో 1100 ఇంజనీర్లు, 1800 మంది లష్కర్లను నియమించామని అన్నారు. సాగునీటిపారుదల శాఖను పూర్తిగా రక్షణ చేశామని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి శాఖను సమగ్రంగా ప్రక్షాళన చేశామని స్పష్టం చేశారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు అటవీ అనుమతులు వచ్చేలా జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అందుకోసం అవసరమైన ఉన్నతాధికారులతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తమ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందని పేర్కొన్నారు. నారాయణపురం రిజర్వాయర్, కొండగట్టు ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో రాజకీయాలు ఉండవని మంత్రి తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల్లో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పారు. రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. తడిసిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కలెక్టర్లు మరో వారం రోజులపాటు కొనుగోలు పట్ల ప్రత్యేక శ్రద్ధ కొనసాగించాలని, జిల్లాలో అవసరమైన మేర ధాన్యం రవాణా కోసం వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా లారీలు కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలులో జాప్యం జరగవద్దని లారీల కొరత ఉన్నచోట ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వెంటవెంటనే మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. భారతదేశంలో మొదటిసారిగా రాష్ట్రంలోనే 84% జనాభాకు ఉచితంగా ఆరు కిలోల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే విప్లవాత్మకమైన పథకమని సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. సన్న బియ్యం సరఫరా వల్ల రేషన్ అక్రమాలు గణనీయంగా తగ్గిపోతాయని, ప్రజలకు 100% ఆహార భద్రత లభిస్తుందని అన్నారు. భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం అమలు కావడంలేదని మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు అంశంలో జ్యుడీషియల్ కమిషన్ కు నాయకులు సహకరించాలని మంత్రి కోరారు. జ్యుడిషియల్ కమిషన్ నివేదిక ప్రకారం తప్పనిసరిగా చర్యలు ఉంటాయని అన్నారు. మీడియా మిత్రులకు ఎస్సారెస్పీ దగ్గర అందుబాటులో ఉన్న భూములు పంపిణీకి ఉన్న సమస్యలు పరిష్కరించి త్వరలోనే ఇంటి పట్టాలు కేటాయిస్తామని అన్నారు. కరీంనగర్ మీడియా మిత్రులు ఇండ్ల పట్టాల పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలోనే పట్టాలు అందించే కార్యక్రమాన్ని చేపడతామని పేర్కొన్నారు. ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాలన దక్షత కారణంగా దేశంలోనే అత్యధికంగా వరి పంట మన తెలంగాణ రాష్ట్రంలో సాగు జరిగిందని, అదే స్థాయిలో భారీ ఎత్తున కొనుగోలు కూడా చేశామని అన్నారు. ఎన్.డి.ఎస్.ఏ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పరిహారం క్రింద 51 కోట్లు విడుదల చేశామని అన్నారు. తడిసిన ధాన్యం కూడా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. అకాల వర్షాలతో రైతుల నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. భూ భారతి చట్టంతో పట్టాదారులకు ఎటువంటి నష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పట్టాదారులను భయ భ్రాంతులకు గురి చేసి గతంలో పేరు మారిన పట్టాలు సైతం అసలైన అర్హులకు చేరాలని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు సర్వే నెంబర్, యాజమాన్యం, విస్తరణ, బౌండరి వివరాలు ఉండేలా అందిస్తామని అన్నారు.

# విద్యతోనే సమాజాన్ని మారుస్తాం

- భవిష్యత్తు తరాలకు బీజం వేస్తాం.. నేనావత్ బాలు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం మార్కెట్ యార్డులో గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్ర బిడ్డలు ఈ రాష్ట్రానికే కాదు, దేశానికి, ప్రపంచానికి మార్గదర్శకంగా ఎదగాలన్న ఆశయం మా ప్రభుత్వానికి ఉంది. ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్లు, 25 ఎకరాల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించడమే మా లక్ష్యమని అన్నారు. ఇది కేవలం బడుల నిర్మాణం కాదు, ఇది సమాజ నిర్మాణమని అన్నారు. ప్రతి వర్గానికి విద్య ద్వారా సమానావకాశాలు కల్పించాలన్న సంకల్పంతో సమ సమాజ నిర్మాణం వైపు సీఎం ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ముందడుగు వేస్తుంది అని అన్నారు. గ్రామీణ ప్రాంత పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఒక అత్యాధునిక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమం దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండలం కొలముంతల్ పహాడ్ గ్రామ సమీపంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో 25 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి త్వరలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య, మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ ఏడ్పుల గోవింద్ యాదవ్, సీనియర్ నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ దొండేటి మల్లారెడ్డి, యువ నాయకులు రమేష్ నాయక్, బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కోతులను పట్టే వాళ్లు కోతులను పట్టుకున్నారు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో ఈ రోజు నెల్లూరు నుంచి కోతులను పట్టే వాళ్ళని తీసుకు వచ్చి కోతులను(67) పట్టించినట్లు సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ తెలిపారు. పట్టణ ప్రజలు కోతుల బారినపడకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు మున్సిపల్ ఆఫీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో ఏర్పాటుచేసిన బిసి సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కామారెడ్డి డిక్లరేషన్ ని అమలు చేయాలని డిమాండ్ చేశారు అలాగే కులాల వారీగా జనాభా గనన చేయడం సంతోషదాయకమని హర్షాన్ని వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను పెంచవచ్చును కావున కాలయాపన చేయకుండా 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో ప్రకటించిన తర్వాతే ఎన్నికలకు పోవాలని ప్రకటించక ముందుకే వెళితే బిసి సోదరులు నష్టపోతారని కాబట్టి 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతే ఎన్నికల పోవాలి లేనిచో మేము పోరాటాలకు చేయుటకు సిద్ధమైతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, పున్న వెంకటేష్ నేత, ముష్ని వీరయ్య, చెరుపల్లి జయలక్ష్మి, తోటపల్లి శీను, మాకం చంద్రమౌళి (సీఎం), గందూరి లక్ష్మణ్, ఎండి ఖాదర్ బాబా, కానుగుల మధు, సురకారపు దశరథం గౌడ్, కాటం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




## మునిసిపల్ శాఖ పట్టణ ప్రధాన కార్యదర్శిగా సముద్రాల సహదేవ్ ఎన్నిక

**జయభేరి, దేవరకొండ :**

భారతీయ జనతా పార్టీ దేవరకొండ మునిసిపల్ శాఖ పట్టణ ప్రధాన కార్యదర్శిలుగా నూతనంగా ఎన్నికైన సముద్రాల సహదేవ్, చిలక రాజు బిక్కు, నాగేంద్ర ను పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్ నియామక పత్రం అందజేయడం జరిగింది. వీరి నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి పట్టణ అధ్యక్షులు సుధాకర్ కి, జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు పట్టణ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని వారు అన్నారు.

# ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు వినతి పత్రం



**జయభేరి, దేవరకొండ :**

వాస్తవాలు ప్రచురిస్తే పత్రిక విలేకరులకు బెదిరింపులు పాల్పడుతున్న డి సి హెచ్ పై చర్యలు తీసుకోవాలని ప్రింట్, మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ అధ్యక్షులు వైయస్.కరుణాకర్ ఎమ్మెల్యే బాలునాయక్ వినతిపత్రం అందజేశారు. వైయస్.కరుణాకర్ మాట్లాడుతూ...ప్రవేట్ క్లినిక్ లకే పరిమితమైన ప్రభుత్వ వైద్యులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు కోరినారు. అదేవిదంగా దేవరకొండ ఏరియా ప్రభుత్వా ఆసుపత్రిలో సమయాపాలన పాటించని డాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని పత్రికలో వార్త రాయడంపై జర్నలిస్టులకు డి సి హెచ్ జిల్లా అధికారి మాతృనాయక్ ఫోన్ చేసి కేసులు పెడతాంఅని భయపాంత్రులకు గురి చేస్తున్నారు. కావున వెంటనే డి సి హెచ్ పైన మరియు సమయపాలన పాటించని డాక్టర్ల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ తరుపున ఎమ్మెల్యే బాలు నాయక్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్నటువంటి వైద్యులు ఎక్కువ వాళ్ళ ప్రవేట్ క్లినిక్ లకే టైం కేటాయించడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి టైం కేటాయించడం లేదు... వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి వాళ్ళ మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. డిసిహెచ్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంఘాల ఆలోచన అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ దేవరకొండ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

## మావోయిస్టులపై చేస్తున్న ఆపరేషన్ కాగార్ నిలిపివేయాలి




**జయభేరి, తుర్కపల్లి, మే 29 :**

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై చేస్తున్న ఆపరేషన్ కాగార్ నిలిపివేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లెం కృష్ణ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ఇబ్రహీం పురం గ్రామంలో గ్రామ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతుందని, ఈ వంద సంవత్సరాల కాలంలో బీద ప్రజల పక్షాన కార్మిక, కర్షక, విద్యార్థి, ఉద్యోగ సమస్యల పైన ఎనలేని పోరాటాలు చేస్తూ ప్రజాసమస్యలు ఎజెండాగా తీసుకొని పనిచేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. మావోయిస్టులను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య, గ్రామ శాఖ కార్యదర్శి గుజ్జుక మహిపాల్, వల్లపు భగవంతు, నాగారం అంజయ్య, బండారి రాజు, మోత్కుపల్లి నర్సింలు, సత్తయ్య, కుమార్ పాల్గొన్నారు.

# ముంపు బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం



**జయభేరి, తుర్కపల్లి, మే 29 :**

భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం చోక్లా తండాలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కి సంబంధించిన జాబితా పై గ్రామ సభను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు బాధిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఒక్కో కుటుంబానికి భార్యాభర్త కలిపి ఒక్క ప్యాకేజీ చొప్పున, 18 ఏళ్లు నిండిన అమ్మాయికి ఒక ప్యాకేజీ, 18 సంవత్సరాలు నిండిన అబ్బాయికి ఒక ప్యాకేజీని ఇవ్వనున్నట్లు ఒక్క ప్యాకేజీకి ₹7 లక్షల 61 వేల రూపాయలతో పాటు ఒక ప్లాటును ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇట్టి ప్లాట్లను యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామ శివారులోని లప్ప నాయక్ తండ సమీపంలో ఇవ్వనున్నట్లు తెలిపారు .ముంపు బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, భూములకు, ఇండ్లకు, బోర్లకు, చెట్లకు అన్ని రకాలుగా గుర్తించి నష్టపరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని అధైర్య పడద్దని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసిల్దార్ దేశ నాయక్, ఇరిగేషన్ డి ఈ అభిషేక్, మాజీ సర్పంచ్ సరితా రామోజీ నాయక్, నాయకులు రాజారాం నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం




**జయభేరి, తుర్కపల్లి, మే 29 :**

ఫోటోగ్రాఫర్లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫోటోగ్రాఫర్ల మండల అధ్యక్షుడు ధ్యాన బోయిన రమేష్ అన్నారు .గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మేడిపల్లిలో చౌటుప్పల్ ,సంస్థాన్ నారాయణపూర్ మండలాలకు సంబంధించిన ఫోటోగ్రాఫర్లపై మద్యం సేవించి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షురాలు ఏశాల శారద, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల రమేష్,జిల్లా కార్యదర్శి పసుల సత్యనారాయణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కసరబోయిన నాగరాజు, కళ్యాణ్ కొండల్, చందర్,దానబోయిన నర్సింహ,సిదెంకి మహేష్,రాగుల వెంకటేష్,సైదులు, వీరు నాయక్ తరితరులు పాల్గొన్నారు

# మాదిగ జాతి ముద్దుబిడ్డకు స్వాగతం



- ఈనెల 31న ఛలో వరంగల్ విజయవంతం చేద్దాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే మహేష్ మాదిగ

**జయభేరి, గజ్వేల్, మే 29 :**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకొని ఈనెల 31న వరంగల్ కు విచ్చేయుచున్న సందర్భంగా కృష్ణ మాదిగ కు ఘనంగా స్వాగతం పలకడానికి వర్గల్ మండలంలో ఉన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే మహేష్ పిలుపు నిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి ఈ 30 సంవత్సరాల కాలంలో మాదిగల వెనుకబాటుతనం పైన అణిచివేత పైన ఎన్నో పోరాటాలు చేసి మాదిగల యొక్క ఆత్మ గౌరవాన్ని దేశం మొత్తం గర్వించే విధంగా ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు ఎమ్మార్పీఎస్ ఈ 30 ఏళ్ల కాలంలో మాదిగల అభ్యున్నతికే కాకుండా సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల సమస్యల పైన సంక్షేమ పథకాలపై ఎన్నో పోరాటాలు చేసి విజయం సాధించారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం సాధించడంలోనూ వృద్ధాప్య పింఛన్లను పెంచడంలోను ఉద్యోగుల ప్రమోషన్లలోను ఎన్నో మిలిటెంట్ పోరాటాలు చేసి విజయాలు సాధించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వర్గల్ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ మాదిగ, ములుగు మండల అధ్యక్షుడు అదాస్ మహేందర్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి పరశురామ్, సభ్యులు ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష విరాళం అందజేసిన వ్యాపార వేత్త



**జయభేరి, గజ్వేల్, మర్కుక్ 29 :**

మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ముదిరాజుల సంఘం ఆద్వర్యంలో కనకదుర్గమ్మ ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఆలయ అభివృద్ధికి ప్రముఖ వ్యాపార వేత్త ఇనకొండ చంద్రా రెడ్డి, వారి కూతురు ప్రణీత రెడ్డిలు గురువారం ఆలయ నిర్వహకులకు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మహేష్, సుధాకర్, రాజు, లక్ష్మణ్, తదితరులున్నారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి



**జయభేరి, తుర్కపల్లి, మే 29 :**

విద్యుత్ షాక్ తో ఆవు మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రెడ్డబోయిన మహేష్ బావి వద్ద గల స్తంభంపై విద్యుత్ వైరు తెగి పడడంతో అక్కడ మేస్తున్న ఆవు విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. 90 వేల రూపాయల విలువగల పాలిచ్చే ఆవు మృతి చెందడంతో ఆయన జీవనోపాధి కోల్పోయాడని, ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.



## విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి

■ పెద్ద ఎత్తున రాష్ట్ర అవతరణ దినోత్సవం.. ఉపముఖ్యమంత్రి భట్టి

**జయభేరి, ఖమ్మం :**

అధికారులతో సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సమావేశం చాలా ప్రత్యేకత సంతరించుకున్న సమావేశం. అన్ని జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందజలో ఉంది. వారం రోజుల్లో నగదు కూడా వారి అకౌంట్ కి వేశాం, గతంలో 2,3 నెలలు అయిన నగదు వేసేవారు కాదు. దీనికి అధికారులకు అభినందనలు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి, దేశంలో ఎక్కడ లేని విధంగా, 5 లక్షల రూపాయలతో ఇళ్లు శాంక్షన్ చేశాం. నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించడం గొప్ప విషయం. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హౌసింగ్ మంత్రి కసరత్తు చేస్తున్నారు. 4 లక్షల 56 వేల ఇళ్లకు నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు. ఒకటి రెండు చోట్ల చిన్న పొరబాట్లు జరిగి, ఇంత మంచి కార్యక్రమానికి చెడ్డపేరు తీసుకుని రావద్దు. సీజన్ మొదలైంది కాబట్టి విత్తనాల పంపిణీ మంచిగా జరగాలి, నకిలీ విత్తనాలు అమ్మవారికి జిల్లాలో పుట్టగతులు ఉండవు. నకిలీ విత్తనాలు అమ్మేవారీ పై చాలా తీవ్రమైన పరిణామాలు ఉంటాయి. భూ భారతి అనేది 10 ఏళ్లు చూసాం, ధరణిలో బంధించిన వాటిని బయటకు తీసుకుని వచ్చేది, ప్రజలకు సరళమైన, న్యాయమైన హక్కులన్నింటినీ కాల రాసిన చట్టం ధరణి. ధరణి నీ తొలగిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం, దానికి తగ్గట్టుగానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కసరత్తు చేశారని అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ రెండు పెద్ద ఎత్తున నిర్వహిస్తాం. జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి. వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లిస్ట్ మొత్తం ఇంచార్జి మంత్రి కి అప్పగించాలి. అధికారులు ఎక్కడ కూడా ఉదాసీనత వ్యక్త పరచొద్దని అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం అన్ని విభాగాలను గాలికి వదిలి వేసింది. బడ్జెట్ పరంగా ఏ ఇబ్బంది లేదు, పూర్తి స్థాయి గా నిధులు విడుదల చేస్తాం. సీజన్ వ్యాధులకు సంబంధించి కలెక్టర్ లు సీరియస్ గా పని చేయాలి. తాగు నీరు కి సంబంధించి లీకేజి లు జరగకుండా అధికారులు పని చేయాలి. ఆసుపత్రులకు సంబంధించి అన్ని ఆసుపత్రులు పిహెచ్సీ నుండి జిల్లా ఆసుపత్రుల వరకు మంచిగా పని చేయాలి. ఉదాసీనత లేకుండా ఉండాలని చెప్పాను, అధికారులు పరుగులు పెట్టాలి, 10 ఏళ్లు వెనుకపడ్డాం. పరుగు పెడితే తప్పించి లక్ష్యాలను అందుకోలేము. జూన్ రెండవ తేదీన ఘనముగా నిర్వహించండని అన్నారు.

## కవిత పార్టీ లెక్కంటో..



**జయభేరి, నిజామాబాద్, మే 29:**

ఇప్పటి సోషల్ మీడియా కాలంలో నిజాలు ఎవరికీ అక్కరలేదు. ప్రచారంలో ఉంటే సరిపోతుంది. అది నిజమా? అబద్ధమా? అనేది తర్వాత సంగతి.. కాకపోతే కాస్తలో పొగ వస్తే చాలు మంట పెట్టడానికి చాలామంది ఉంటారు. పార్లమెంట్ ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత ఓడిపోయారు అనేది వాస్తవం. ఆ తర్వాత కుమార్తెకు గులాబీ సుప్రీం ఎమ్మెల్సీ స్థానాన్ని కట్టబెట్టారు అనేది కూడా నిజమే. కానీ ఎప్పుడైతే పార్టీలో ఆమె ప్రభావం తగ్గిందో అప్పటినుంచి ఏదో జరిగిపోతోంది అన్నట్టుగా వార్తలు రావడం మొదలైంది. కాకపోతే ఎప్పటికప్పుడు వీటికి గులాబీ బాస్ చెక్ పెట్టుకుంటూ వస్తున్నారు. హరీష్ రావు పార్టీకి దూరంగా ఉన్నారని.. పార్టీ నుంచి వెళ్ళిపోతున్నారని..కొద్దిరోజులు ప్రచారం జరిగింది. ఆ తర్వాత గులాబీ సుప్రీం దగ్గర నుంచి పిలుపు రావడంతో ఒకసారి గా ఆ పుకార్లకు ఫుల్ స్టాప్ పడింది. మళ్లీ కొద్ది రోజుల తర్వాత కల్వకుంట్ల తారక రామారావు కాబోయే ముఖ్యమంత్రి అని.. మరికొద్ది రోజుల్లోనే పట్టాభిషేకమని వార్తలు వచ్చాయి. ఆ తర్వాత అది కూడా ఆ వాస్తవమని తేలిపోయింది. ఇక ఇప్పుడు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీకి సంబంధించి రోజుకో తీరుగా వార్తలు వస్తున్నాయి. గులాబీ సుప్రీంకు కల్వకుంట్ల కవిత లేఖలు రాశారు అనేది వాస్తవం. అందులో కొన్ని విషయాలను ప్రస్తావించారనేది కూడా నిజం. కాకపోతే ఈ లేఖల వ్యవహారం గతంలో ఎప్పుడు బయటికి రాలేదు. అంతర్గత వ్యవహారం బయటికి రావడం.. కల్వకుంట్ల కవిత తన తండ్రిని దేవుడిగా.. చుట్టూ ఉన్న వారిని దయ్యాలుగా అభివర్ణించడం కాస్త చర్చకి దారి తీసింది. మరుసటి రోజు ఆమె సోదరుడు.. కారు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడి హోదాలో విలేకరుల సమావేశం నిర్వహించడం.. పార్టీలోని అంతగత విషయాలు బయటకు చెప్పడం కరెక్ట్ కాదని హెచ్చరించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇక ఈ పరిణామాలకు తగ్గట్టుగానే రకరకాల వార్తలను కొన్ని పత్రికలు రాయటం.. సోషల్ మీడియాలో కొన్ని యూట్యూబ్ ఛానల్స్ రకరకాల ప్రచారం చేయడంతో తెలంగాణ రాజకీయాలలో రకరకాల చర్చలు జరుగుతున్నాయి. కవిత సొంత పార్టీ ఏర్పాటు సంబంధించిన విషయం కొద్దిరోజులుగా తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తోంది. దీంతో అసలు విషయాలు పక్కదారి పడుతున్నాయి. కవిత ఇంటికి పార్టీ ఎంపీ ఒకరు వెళ్ళటం.. తన తండ్రి దూతగా అతడు కల్వకుంట్ల కవితతో చర్చలు జరపడం.. వంటి పరిణామల తర్వాత కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేయబోరని.. తండ్రి చాటున రాజకీయాలు చేస్తారని ఓ వర్గం మీడియా రాసింది.. ఇవి ఇలా ఉండగానే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మరో బాంబులాంటి వార్త తెలుగు మీడియాలో సంచలనం సృష్టించింది. అయితే దీనిని కవిత ఖండించారు. అయితే ఇలాంటి వార్తలు లీకులు ఇస్తే తప్ప రాసే అవకాశం లేదని.. ఇలానే లీకులు ఇచ్చుకుంటూ పోతే రాజకీయ మనగడే ప్రమాదంలో పడుతుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.. కల్వకుంట్ల కవితకు రాజకీయ పార్టీ పెట్టుకునే అధికారం ఉందని.. కాకపోతే ఇలా లీకులు ఇచ్చుకుంటూ వెళ్తే ప్రమాదం ఏర్పడుతుందని.. అది అంతిమంగా గులాబీ సుప్రీం కుమార్తెకు నష్టం చేకూర్చుతుందని కొంతమంది వాదిస్తున్నారు.

## ఆన్ లైన్ బెట్టింగులకు బానిసై..


**జయభేరి, మేడ్చల్:**

ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ లకి బానిసై రాత్రి సమయాల్లో ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు మహబూబ్నగర్ కు చెందిన అల్లం శివ అనే వ్యక్తిని పహాడి షరీఫ్ పోలీసులు అరెస్టు చేసినట్లు రాచకొండ సిటీ సుధీర్ బాబు మీడియాకు తెలిపారు, నిందితుడు శివ పై ఈ ఐదు నెలల్లో పహాడి షరీఫ్, శంషాబాద్, హయత్ నగర్, ఎల్బీనగర్, పోలీస్ స్టేషన్ లలో ఏడు కేసులు నమోదు అయ్యాయన్నారు, నిందితుని వద్ద నుండి 20 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, రెండు బైక్ లు, నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్ కి తరలిస్తున్నట్లు తెలిపారు సిపి సుదీర్ బాబు...

# తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులు ప్రకటన

■ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా ప్రభాస్ 'కల్కి'. బెస్ట్ యాక్టర్‌గా బన్నీ

**జయభేరి, హైదరాబాద్, మే 29 :**



తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ ఛైర్ పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో అవార్డులు ప్రకటించారు. 2024 ఏడాదికి సంబంధించి.. ఫస్ట్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా.. ప్రభాస్ 'కల్కి 2898 ఏడి' మూవీ నిలిచింది. అలాగే సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ 'పొట్టేల్', థర్డ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ 'లక్కీ భాస్కర్' పురస్కారాలు అందుకున్నాయి. మొత్తం 1,248 నామినేషన్లను కమిటీ పరిశీలించింది. వ్యక్తిగత కేటగిరీలో 1,172.. ఫీచర్ ఫిల్మ్ డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్ వంటి ఇతర విభాగాల్లో 76 అప్లికేషన్స్ వచ్చాయి.

**14 ఏళ్ల తర్వాత..**

దాదాపు 14 ఏళ్ల తర్వాత ఈ అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ 31 వరకూ ఏడాదికి ఒక ఉత్తమ చిత్రానికి.. సెన్సార్ అయిన చిత్రాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. 2024కు సంబంధించి అన్నీ కేటగిరీల్లోనూ అవార్డులు ఇచ్చారు. ఉత్తమ నటుడు, దర్శకుడు సహా మొత్తం 21 మందికి వ్యక్తిగత, స్పెషల్ జ్యూరీ అవార్డులు ఇచ్చారు.

తెలుగుతో పాటు ఉర్దూ చిత్రాలకూ అవార్డుల్లో ప్రాధాన్యత ఇచ్చారు. వీటితో పాటే ఎన్టీఆర్, బీఎన్ రెడ్డి, పైడి జయరాజు, నాగిరెడ్డి చక్రపాణి, కాంతారావు, రఘుపతి వెంకయ్య పేర్లలో స్పెషల్ అవార్డులు ప్రకటించారు. 'పుష్ప 2' సినిమాకు అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడిగా అవార్డు వరించింది. అలాగే ఉత్తమ నటిగా నివేదా థామస్.. '35 ఇది చిన్న కథ కాదు' మూవీకి పురస్కారం అందించారు.

**అవార్డుల జాబితా ఇదే..**

ఫస్ట్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కల్కి 2898 ఏడీ
సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ పొట్టేల్
మూడో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ లక్కీ భాస్కర్
జాతీయ సమైక్యత, మత సామరస్యం, సామాజిక అభ్యున్నతిపై బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కమిటీ కుర్రాళ్లు
ఉత్తమ ప్రజాదరణ చిత్రం ఐ అండ్ మై ఫ్రెండ్స్
హిస్టరీ విభాగంలో ఫీచర్ హెరిటేజ్ మూవీ రజాకార్
ఉత్తమ బాలల చిత్రం 35 ఇది చిన్న కథ కాదు
ఉత్తమ పరిచయ దర్శకుడు యధువంశీ (కమిటీ కుర్రాళ్లు)

**వ్యక్తిగత విభాగాల్లో..**

బెస్ట్ యాక్టర్ అల్లు అర్జున్ (పుష్ప 2)
బెస్ట్ యాక్ట్రెస్ నివేదా థామస్ (35 ఇది చిన్న కథ కాదు)
బెస్ట్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ (కల్కి)
బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ SJ సూర్య (సరిపోదా శనివారం)
బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్ శరణ్య ప్రదీప్ (అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్)
బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో (రజాకార్)
బెస్ట్ మేల్ ప్లే బ్యాక్ సింగర్ సిద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకోన నిజమే చెబుతున్న సాంగ్)
బెస్ట్ ఫిమేల్ ప్లే బ్యాక్ సింగర్ శ్రేయ ఘోషల్ (పుష్ప 2 సూసీకి సాంగ్)
బెస్ట్ కమెడియన్ సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా)
బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ అరుణ్ దేవ్ (35 ఇది చిన్న కథ కాదు) మాస్టర్ హారిక (మెర్సీ కిల్లింగ్)
బెస్ట్ స్టోరీ రైటర్ శివ పాలడుగు (మ్యూజిక్ షాప్ మూర్తి)
బెస్ట్ స్క్రీన్ ప్లే వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్)
బెస్ట్ లిరిసిస్ట్ చంద్రబోస్ (రాజు యాదవ్)
బెస్ట్ సినిమాటోగ్రాఫర్ విశ్వనాధ్ రెడ్డి (గామి)
బెస్ట్ ఎడిటర్ నవీన్ నూలి (లక్కీ భాస్కర్)
బెస్ట్ ఆడియోగ్రాఫర్ అరవింద్ మీనన్ (గామి)
బెస్ట్ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ దేవర ఆయుధ పూజ సాంగ్
బెస్ట్ ఆర్ట్ డైరెక్టర్ అధినితిన్ జిహాని చౌదరి (కల్కి)
బెస్ట్ యాక్షన్ కొరియోగ్రాఫర్ చంద్రశేఖర్ రాథోడ్ (గ్యాంగ్ స్టర్)
బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్ నల్ల శీను (రజాకార్)
బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్ అర్చన రావు, అజయ్ కుమార్ (కల్కి)
స్పెషల్ జ్యూరి అవార్డు (హీరో) దుల్కర్ సల్మాన్ (లక్కీ భాస్కర్)
స్పెషల్ జ్యూరి అవార్డు (హీరోయిన్) అనన్య నాగళ్ళ (పొట్టేల్)
స్పెషల్ జ్యూరి అవార్డు (డైరెక్టర్) సుజీత్, సందీప్ (క)
స్పెషల్ జ్యూరి అవార్డు (నిర్మాత) ప్రశాంతి రెడ్డి, రాజేష్ కల్లేపల్లి (రాజు యాదవ్)
జ్యూరి స్పెషల్ మెన్షన్ (సింగర్) ఫారియా అబ్దుల్లా (ర్యాప్ సాంగ్ మత్తు వదలరా)
బెస్ట్ బుక్ ఆన్ సినిమా మన సినిమా ఫస్ట్ రీల్ (రెంటాల జయదేవ్)

# జూన్ 8 చేప ప్రసాదం పంపిణీ

**జయభేరి, హైదరాబాద్, మే 29:**



ప్రతీ ఏటా తెలుగు రాష్ట్రాల ప్రజలకు బత్తిని సోదరులు ఇచ్చే చేప ప్రసాదం ఓ పండుగలా జరుగుతుంది. భారీగా జనం ఈ చేప ప్రసాదం కోసం పోటీ పడుతుంటారు. ఈ ఏడాది జూన్ 8వ తేదీన ఈ చేప ప్రసాదం పంపిణీ జరగనున్న వేళ అధికారులు ముందస్తు వ్యూహాలతో, తొక్కిసలాటకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లకు సిద్ధమైయ్యారు. 185 సంవత్సరాలుగా ఉబ్బస వ్యాధిగ్రస్తులకు హైదరాబాద్ లో బత్తిని సోదరులు చేపప్రసాదం పంపిణీ చేస్తున్నారు. లక్షల మంది పాల్గొనే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పోలీసులు పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సంవత్సరం చేప ప్రసాదం పంపిణీ కోసం 1.5 లక్షల చేప పిల్లలను ఏర్పాటు చేసినట్లు ఫిషరీస్ డిపార్ట్మెంట్ తెలిపింది. చేప పిల్లల ఖర్చును నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ భరించాలని సూచించారు. వచ్చే భక్తులకు క్యూ లైన్ లో ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు, మహిళలకు వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయనున్నారు. వీఐపీ పాస్ లు లిమిట్ గా ఇవ్వడం వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని భావించి, ఆ దిశగా చర్యలు తీసుకోనున్నారు. చేప ప్రసాదం కోసం ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండడంతో వారికి సరిపడ తాగునీటి సౌకర్యాలు , టాయిలెట్స్ ఏర్పాటు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే భోజన సౌకర్యాలకు ఇలా ఎటువంటి ఇబ్బందులు సర్వం సిద్ధం చేయనున్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పక్కా ప్లాన్ రూపొందించనున్నారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ చుట్టూ పది పార్కింగ్ ప్రదేశాలు కేటాయించారు. వాహనాలు మొరాయించినప్పుడు వాటిని తీసుకెళ్లడానికి క్రేన్ వాహనాలు సిద్ధం చేశారు. వీటితోపాటు ఎక్కడికక్కడ సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీ పూర్తయ్యే వరకూ జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండటంతోపాటు మొబైల్ టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోనున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించేందుకు తగిన వాహనాలు సిద్ధం చేశారు. వెటర్నరీ డాక్టర్ లు ఫిష్ పర్యవేక్షణ చేయడంతోపాటు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆహార పర్యవేక్షణ చేసేలా చర్యలు చేపట్టారు. దూద్ బౌలి, నాంపల్లి లో కరెంట్ ఇబ్బందులు లేకుండా చూడటంతోపాటు, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి రావడం కోసం ఆర్టీసీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడ ,చర్లపల్లి నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులోకి తేనున్నారు. చేప ప్రసాదం పంపిణీ జరిగే ప్రదేశాల్లో వీల్ చైర్లు ఏర్పాటు చేయడం ,నాలుగు హెల్త్ క్యాంపులు ,నాలుగు అంబులెన్స్ లు సిద్ధంగా ఉండనున్నాయి. చేప ప్రసాదం వేసే వాలంటీర్లకు సీపీఆర్ శిక్షణ ఇవ్వనున్నారు. ప్రసాదం కోసం టోకెన్ లకు అదనపు కౌంటర్ లు ఏర్పాటు చేయడం, ఐ అండ్ పీఆర్ ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇవ్వడం చేప ప్రసాదం కోసం వచ్చే వారికి తగిన సమాచారం అందించడం, లయన్స్ క్లబ్ ,NCC నుంచి వాలంటీర్ లను అందుబాటులో ఉంచడం,. అన్ని డిపార్ట్మెంట్ లను కోఆర్డినేట్ చేసుకోవడానికి 20 ప్రాంతాల్లో ఒక ఆర్డీవో,ఒక అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేయడం ద్వారా ఈ సారి చేప ప్రసాదం పంపిణీకి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ సర్వం సిద్ధంకాబోతోంది.



## చిరునామా కనుగొనడంలో ఇబ్బందులకు ఇక చెక్!

■ ఆధార్ తరహాలో యూనిక్ నంబర్ కేటాయింపు
■ 'డిజిటల్ అడ్రస్ సిస్టమ్' తేనున్న కేంద్ర ప్రభుత్వం


**జయభేరి, న్యూఢిల్లీ, మే 29:**

మహానగరాల్లో కొత్తవారు ఏదైనా ఒక అడ్రస్ కనుగొనడమంటే కత్తి మీద సాము చేయడం వంటిదే. గూగుల్ మ్యాప్ సైతం కచ్చితత్వంతో మనం కోరుకున్న చిరునామాకు మనలను తీసుకెళ్లలేకపోతున్నది. కొన్నిసార్లు మనం వెళ్లదలచుకున్న ప్రదేశాన్ని సమీపంలోని బండగుర్తు (ల్యాండ్‌మార్క్) ఆధారంగా కనుగొనాల్సి వస్తుంది. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి ఇంటికి (చిరునామాకు) ఆధార్ తరహాలో ఓ ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపు నంబర్ ఇవ్వనున్నట్టు తెలిసింది. దీంతో ప్రతి భారతీయుడి నివాసానికి అధికారికమైన ఓ ప్రత్యేక గుర్తింపు నంబర్ (డిజిపిన్ నంబర్) లభించనుంది. తాను నివసిస్తున్న ప్రదేశానికి భవిష్యత్తులో ఇదే ఐడీ ప్రూఫ్‌గా మారనుంది. నివాసాలను, ప్రదేశాలను కచ్చితంగా, వేగంగా కనుగొనే లక్ష్యంగా ఈ ప్రత్యేక డిజిటల్ ఐడీ నంబర్ పంపిణీకి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు ఓ ఆంగ్ల పత్రిక వార్తా కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతమున్న భౌతిక చిరునామాలను డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) వ్యవస్థలో అనుసంధానం చేయడానికి కేంద్రం సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం దేశంలో అడ్రస్‌ల డాటాను నిర్వహించేందుకు ఓ ప్రామాణికమైన వ్యవస్థ అందుబాటులో లేదు. దీంతో ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని చాలామంది తప్పుడు అడ్రస్‌లతో మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఈ చిరునామాల డాటాకు సంబంధించి దేశంలో స్పష్టమైన నియమ నిబంధనలు అమలులో లేకపోవడంతో పలు ప్రైవేటు కంపెనీలు పౌరుల వద్ద వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, వారి అనుమతి లేకుండానే ఇతరులతో పంచుకుంటున్నాయి. ప్రభుత్వం అమలుచేయనున్న కొత్త డిజిటల్ ఐడీలతో ఈ అక్రమాలన్నింటికీ అడ్డుకట్టవేయవచ్చని ఆ పత్రిక కథనం వివరించింది. డిజిటల్ ఐడీలతో పౌరుల వ్యక్తిగత వివరాలు వారి నియంత్రణలో ఉండిపోతాయి. ఎవరైనా ఆ వివరాలను పొందాలంటే ఇకపై సదరు వ్యక్తి అనుమతి ద్వారానే సాధ్యం కానుంది.

# మనువాద సంస్కరణలు మా పేద విద్యార్థులకేనా?

■ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్

**జయభేరి, హైదరాబాద్ మే 29:**



కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎస్సీ గురుకుల విద్యార్థుల పట్ల చూపిస్తున్న వివక్షపై ఆయన మండిపడ్డారు. విద్యార్థులే టాయిలెట్లు శుభ్రం చేసుకోవాలి.. వాళ్ల వంటలు వాళ్లే చేసుకోవాలన్న అలుగు వర్షిణి వ్యాఖ్యలను కూడా ఆర్ఎస్పీ తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి గారు.. మీరే మంత్రిగా ఉన్న సాంఘీక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఒక ఐఏఎస్ అధికారి డా. అలుగు వర్షిణి.. దళిత విద్యార్థులు సంపన్న వర్గాల నుండి రాలేదు కావున హాస్టల్స్‌లో వారి టాయిలెట్స్ వాళ్లే శుభ్రం చేసుకోవాలి, వాళ్ల వంటలు వాళ్ళే చేసుకోవాలి, ఇందులో తప్పేముంది అని బహిరంగంగా హుకుం ఇచ్చారు. దీన్ని ప్రశ్నించిన తల్లిదండ్రులను బయటకు గెంటేయండి అని చెబుతున్నారు. ఈ లాంటి 'మంచి' అలవాట్లు విద్యార్థులకు భవిష్యత్‌లో చాలా బాగా పనికొస్తాయని వారు గట్టిగా సమర్థించుకుంటున్నారు కూడా. పైగా దీన్ని రాజకీయం కూడా చేయొద్దు అని వారు హెచ్చరిస్తున్నారు. మీ ఆదేశాలు లేకుండా ఏ అధికారి కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోరు. తరతరాలుగా మా టాయిలెట్లు మేం కడుక్కుంటూనే ఈ నిచ్చెనమెట్ల సమాజం టాయిలెట్లు కూడా మేమే కడుగుతున్నాం. అయినా ఇన్ని గొప్ప మనువాద సంస్కరణలు మా పేద విద్యార్థులకేనా? మీ పిల్లలు చదివే కార్పొరేట్ స్కూల్స్‌లో కూడా అమలు చేయాలని మీ అధికారులకు చెప్పండి. అలాగే ముఖ్యమంత్రిగా, సంక్షేమ మంత్రిగా, సంపన్న వర్గాల ప్రతినిధిగా మీరు కూడా మీ టాయిలెట్ ఈ రోజు నుండే కడుక్కోండి, మీ మంత్రులతో, అధికారులతో కడిగించండి, గాంధీ భవన్‌లో మీ సహచరులతో కడిగించండి. ప్రతి రోజూ ఆ ఫోటోలను వీడియోలను తెలంగాణ ప్రజలతో షేర్ చేసుకోండి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. రేవంత్ రెడ్డి గారి బంగళాకు ఈ రోజు నుండి పోవడం మానేయాలని హౌస్ కీపింగ్ సోదరులకు మనవి. ప్రతిరోజూ అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా తూట్లుపొడుస్తున్నా, నిలదీయకుండా నిస్సిగ్గుగా అందులో బానిసలుగా కొనసాగుతున్న మా ఎస్సీ ఎస్టీ సోదరులు మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహకు ఈ పోస్టు అంకితం అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. జై భీం.. జై తెలంగాణ.. అని ఆర్ఎస్పీ నినదించారు.

## సరస్వతి పుష్కర ఆదాయం రెండు కోట్ల 83 లక్షలు

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి:**

సరస్వతి నది పుష్కరాల సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి పుష్కరాలు 12 రోజులలో హుండీ ద్వారా రు.1,36,28,099 ఆదాయం వచ్చినట్లు హుండీల పర్యవేక్షణాధికారి నందనం కవిత తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, సహాయ కమీషనర్ ఆర్ సునిత పాల్గొన్నారు. గదుల అద్దె ద్వారా రు. 1,71,000, హోమముల ద్వారా రు.1,23,000, శీఘ్రదర్శనం ద్వారా రు. 5,60,000, ప్రసాదముల ద్వారా రు.138,36,552, హుండీల ఆదాయం రు. 1,36,28,099, మొత్తం రు. 2,83,18,651, మిశ్రమ బంగారు 15 గ్రాములు, మిశ్రమ వెండి 1750 గ్రాములు వచ్చినట్లు పర్యవేక్షణాధికారి నందనం కవితవెల్లడించారు.

ప్రజల
జయభేరి
సినిమా
05
30-05-2025
శుక్రవారం
jayabheridaily.com




## పవన్ కళ్యాణ్ జోరు మాములుగా లేదు.. 4 గంట్లోనే డబ్బింగ్ పూర్తి చేశారా..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం జూన్ 12న విడుదల కానున్న విషయం తెలిసిందే. సరిగ్గా రెండు వారాలలో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చి పవన్ అభిమానులకి మంచి వినోదం పంచనుంది. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ ఎప్పటినుండో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఈ సినిమా పెండింగ్ సినిమాలను కంప్లీట్ చేసే పనిలో బిజీగా ఉన్నారు. పగలు షూటింగ్ చేస్తూ.. రాత్రి డబ్బింగ్ చెపుతూ.. సినిమాలపట్ల తనకు ఉన్న అంకింత భావాన్ని చాటుకున్నారు. హరిహర వీరమల్లు కోసం నాలుగు గంటల్లోనే పవన్ డబ్బింగ్ పూర్తి చేసినట్టు తెలుస్తుంది. ఇతర సినిమాలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, షూటింగ్ ముగించిన తర్వాత రాత్రి 10 గంటలకు డబ్బింగ్ ప్రారంభించి, కేవలం 4 గంటల్లోనే డబ్బింగ్ మొత్తం పూర్తి చేశారు. పవర్ తుఫానుకు రెడీగా ఉండండి. జూన్ 12న సినిమా థియేటర్లలో అడ్రినలిన్‌తో నిండిన రైడ్ కోసం వేచి చూడండి అంటూ చిత్ర బృందం ఎక్స్ లో తెలియజేసింది. పవన్ OG షూటింగ్ చేసి వచ్చి, అర్థరాత్రి 2 గంటల వరకూ ఏకధాటిగా డబ్బింగ్ చెప్పినట్లుగా తెలుస్తోంది. ఇది కదా మా పవర్ స్టార్ అంటే అని ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇక హరిహర వీరమల్లు సినిమా ట్రైలర్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది ప్రేక్షకులలో బజ్‌ను తీసుకువస్తుందని ఆశిస్తూ ఉన్నారు. ఈ చిత్ర నిర్మాత AM రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లముడి సంయుక్తంగా మూవీని తెరకెక్కించారు. ఈ చారిత్రక యాక్షన్ డ్రామాలో నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. 18వ శతాబ్దం నాటి కథాంశంతో పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా 'హరి హర వీర మల్లు' రూపొందుతోంది. బాబీ డియోల్ కీలక పాత్రలో కనిపించనుండగా నాజర్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్, ఆదిత్య మీనన్, నోరా ఫతేహి ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ చిత్రం టిక్కెట్ల అమ్మకాలు ఇప్పటికే విదేశాలలో ప్రారంభమయ్యాయి, కానీ భారతదేశంలో ఇంకా మొదలు కాలేదు. స్టార్ట్ అయితే మాత్రం హాట్ కేకుల్లా అమ్ముడు పోవడం ఖాయం.

## వినాయక చవితికి 'మాస్ జాతర'



రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ఉపశీర్షిక. భాను భోగవరపు దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. శ్రీలీల కథానాయిక. ఈ చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా ఆగస్ట్ 27న విడుదల చేయబోతున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని,
వింటేజ్ వైబ్స్, కమర్షియల్ హంగులు కలబోసిన పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ ఇదని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: విధు అయ్యన్న, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, నిర్మాణ సంస్థలు: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, దర్శకత్వం: భాను భోగవరపు.



## ఏం ఛేంజ్ గురూ..

ప్రస్తుతం ఇండస్ట్రీలో అత్యధిక డిమాండ్ ఉన్న హీరోయిన్లలో ఆమె ఒకరు. అతి తక్కువ సమయంలోనే నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. అందం, అభినయంతో కుర్రకారు హృదయాలను దొచేసింది. కానీ సినిమా, తన పాత్ర కోసం ఊహించని రిస్క్ చేసింది. సినిమా కోసం ఏకంగా 89 కిలోల బరువు పెరిగింది. కట్ చేస్తే.. ఇప్పుడు ఏడాదిలోనే నాజుగ్గా మారి షాకిస్తోంది. అతి తక్కువ సమయంలోనే బాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న హీరోయిన్. దమ్ లగా కే హైషా చిత్రంతో అలరించనుంది. అయితే ఈ సినిమా కోసం ఏకంగా 32 కిలోలు తగ్గి అభిమానులను షాక్ కు గురిచేసింది. కేవలం ఒక్క సంవత్సరంలోనే 89 కిలోల నుంచి 57 కిలోలకు వచ్చింది. కఠిన డైట్ ఫాలో కాకుండా.. ఆకలితో ఉండకుండానే దాదాపు 35 కిలోలు తగ్గింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ ముద్దుగుమ్మ తన బరువు తగ్గడానికి గల కారణాలు చెప్పుకొచ్చింది. బరువు తగ్గడానికి ఎలాంటి ఆహారాలకు దూరంగా ఉండాలి.. ? ఏ ఆహారాన్ని ఎంత పరిమాణంలో తీసుకోవాలి? అనే విషయాలపై సరైన ప్లాన్ చేసుకోవాలని తెలిపింది. ఇంట్లో చేసిన భోజనాలు ఎక్కువగా తీసుకున్నట్లు చెప్పుకొచ్చింది. అలాగే మార్నింగ్ ఎక్కువ క్యాలరీస్ ఉన్న బ్రేక్ ఫాస్ట్ తీసుకోవద్దని.. నానబెట్టిన బాదం, పండ్లు, టోస్ట్ వంటి పదార్థాలు తీసుకున్నట్లు తెలిపింది. ప్రతి రోజూ వ్యాయామం చేశానని.. పైలేట్స్, వెయిట్ ట్రైనింగ్, వాకింగ్, డ్యాన్స్ ఎక్కువగా చేసినట్లు చెప్పుకొచ్చింది. బరువు తగ్గడానికి ఎప్పుడూ తొందరపడలేదని.. ప్రతి కిలో తగ్గే వరకు ఎంతో ఓపిగ్గా, ప్రశాంతంగా వెయిట్ చేసినట్లు తెలిపింది. ప్రతిరోజు బరువు చూసుకోలేదని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస సినిమాలతో సత్తా చాటుతుంది భూమి.



## పెదవి ముద్దులతో పాపులర్..

ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్స్ గా ఎదిగారు. అందం అభినయం ఉన్న ఈ అమ్మడికి అదృష్టం మాత్రం కలిసి రాలేదు. ఒక్క సినిమాలోనే 30 లిప్‌లాక్ సీన్స్ తో ఒక్కసారిగా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారిపోయింది. 1987 మే 16న నోయిడాలో సోనాల్ చౌహాన్ జన్మించింది. సోనాల్ నోయిడాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదువుకుంది. ఆ తర్వాత, సోనాల్ ఢిల్లీలోని గార్గి కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. అనంతరం 2005లో మిస్ వరల్డ్ టూరిజం టైటిల్‌ను గెలుచుకుంది. ఈ టైటిల్ గెలుచుకున్న తొలి ఇండియన్‌గా సోనాల్ నిలిచింది. హిమేష్ రేష్మియా మ్యూజిక్ ఆల్బమ్ ఆప్కా సురూర్‌లోని 'సంఝో నా' పాటలో సోనాల్ మొదటిసారి కనిపించింది. ఇక ఇమ్రాన్ హష్మీతో కలిసి జన్నత్(2008) చిత్రం ద్వారా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది సోనాల్. ఈ సినిమా హిట్ అయినప్పటికీ.. సోనాల్‌కి ఆ తర్వాత చెప్పుకోదగ్గ ఆఫర్లు ఏం రాలేదు. 2013లో, '3G ఎ కిల్లర్ కనెక్షన్' అనే చిత్రంలో నటించింది సోనాల్ చౌహాన్. ఇందులో నీల్ నితిన్ ముఖేష్ హీరోగా నటించాడు. ఇది బాక్సాఫీస్ దగ్గర ఫ్లాప్ అయింది. కానీ రికార్డు బ్రేకింగ్‌గా ఈ చిత్రంలో 30 కిస్ సీన్స్ ఉన్నాయి. గతంలో ఇమ్రాన్ హష్మీ, మల్లికా షెరావత్ చిత్రం మర్డర్ సినిమాలో అత్యధికంగా 20 కిస్ సీన్స్ ఉండగా.. ఆ రికార్డును 3G సినిమా (30 కిస్ సీన్స్) బ్రేక్ చేసింది. సోనాల్ చౌహాన్ హిందీతో పాటు తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో కూడా సినిమాలు చేసింది. ఆమె మొదటి తెలుగు చిత్రం రెయిన్‌బో(2008). ఆ తర్వాత నాగార్జున, ప్రభాస్, రవితేజ, బాలకృష్ణ లాంటి స్టార్ హీరోల సరసన నటించింది. ఇక సోనాల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఎలప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పుడూ లేటెస్ట్ ఫోటోలతో ఫ్యాన్స్‌ను అలరిస్తుంది.

## నార్త్ అబ్బాయి.. సౌత్ అమ్మాయి ప్రేమ...



### ఇంట్రెస్టింగ్‌గా జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి' టీజర్

బాలీవుడ్ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా కలిసి నటించిన రొమాంటిక్ కామెడీ చిత్రం 'పరమ్ సుందరి' ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని తుషార్ జలోటా ('దాస్వి' ఫేమ్) దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నార్త్ ఇండియాకు చెందిన 'పరం' (సిద్ధార్థ్ మల్హోత్రా), సౌత్ ఇండియాకు చెందిన 'సుందరి' (జాన్వీ కపూర్) మధ్య ప్రేమకథగా సాగనుంది. వీరిద్దరి మధ్య సాంస్కృతిక భేదాలు, హాస్యభరితమైన సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ చిత్రంలో రాజీవ్ ఖండేల్వాల్, ఆకాష్ దహియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'పరమ్ సుందరి' చిత్రం జూలై 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది.
ఈ టీజర్‌లో కేరళలోని అందమైన బ్యాక్‌వాటర్స్, హౌస్‌బోట్‌ల నేపథ్యం అద్భుతంగా ఉంది. సిద్ధార్థ్, జాన్వీ ఒక బైక్‌పై రొమాన్స్ చేస్తూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో సోను నిగమ్ ఆలపించిన మధురమైన పాట హైలైట్‌గా నిలిచింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com